
జిల్లాల సమాహారం

మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

28 మంగళవారం, నవంబర్ 2023 పేజీలు :04

2లో

# రాష్ట్రానికి కుటుంబ పాలన చేటు







మొదటి పేజీ తరువాయి

# ప్రజాస్వామ్యానికి కుటుంబ పాలన చేటు.

**చేవెళ్ల :నవంబర్ 28 (మరో ఉదయం)**

చేవెళ్ల నియోజకవర్గం లో యాదయ్య కుటుంబ పాలనను అంతం చేయల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు.తను వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమన్నారు.తన కుటుంబం నుంచి తనదే మొదటి నామినేషన్ చివరి నామినేషన్ . అన్నారు. ఈ విషయంపై చేవెళ్ల ప్రజలకు బాండ్ పేపర్ రాసి ఇవ్వడం విశేషం. చేవెళ్ల రచ్చబండ వద్ద ప్రజల ముందు ఆరు గ్యారెంటీల పథకాల కోసం ఆయన సైతం ప్రమాణం చేశారు . గత పది సంవత్సరాలుగా చేవెళ్ల నియోజకవర్గం లో చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాల యాదయ్య చేస్తున్నటువంటి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో పెద్దదొర కుటుంబ పాలన చేస్తుంటే చేవెళ్ల లో నియోజకవర్గం చిన్న దొర దళిత దొర యాదయ్య కుటుంబ రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు.తాను కుటుంబ పాలనకు వ్యతిరేకమని జీవితాంతం, కాంగ్రెస్ పార్టీతోనే ఉంటానని చివరి శ్వాస వరకు తన కుటుంబం నుంచి తాను వేస్తున్న మొదటిది చివరిది అన్నారు. తన కుటుంబ సభ్యులకు ఎవరికి పదవులు కట్టబెట్టనని ప్రకటించరు.మంగళవారం ఎన్నికల ప్రచారం చివరి రోజున చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీమ్ భరత్ ను చేవెళ్ల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ సమావేశాన్ని నిర్వహించారు . ఇక్కడ ఇంద్రారెడ్డి తో కలిసి పని చేశానని గుర్తు చేశారు. ఇంద్ర రెడ్డి వచ్చినటువంటి బాటలో నుండే నేను కూడా పనిచేసి వచ్చానని తాను యువకుడుగా ఉండి నామినేషన్ వేస్తే నన్ను బెదిరించి వినకపోతే కిడ్నాప్ చేసి చంపడానికి ప్రయత్నించరని పేర్కొన్నారు . తాను భయపడకుండా అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ప్రజాక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వాలపై రాజకీయ నాయకులపై పోరాడుతూ ఉన్నానని పేర్కొన్నారు.ఆ పోరాటంలో తాను ఎవ్వరికీ లొంగనందుకు నాపై తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. నిత్యం తన గురించి కేసులు ఉన్నాయని ప్రచారం చేస్తున్నటువంటి కాల యాదయ్య డబ్బులు ఇచ్చి నా బంధువులతో నన్ను బదలాం చేయిస్తున్నాడు అని అన్నారు .తన జీవితమంతా ప్రజల హక్కుల కోసమే,సమ సమాజ నిర్మాణం కోసమే అన్నారు. నిరంతరం పోరాడిన వాడినని ప్రజల కోసం పోరాడిన వారిపై కేసులు బరాబర్ ఉంటాయని పేర్కొన్నారు . కేటీఆర్ చెప్పినట్టు గంగిగోవు లాంటి నువ్వు తిని చెట్టు కింద పడుకుంటే తన పై కేసులు ఎలా ఉంటాయని ప్రశ్నించారు . చేవెళ్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ఆరు గ్యారెంటీ ల పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.టిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. యాదయ్య కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడుతున్నారని ఆయన అన్నారు. చేవెళ్ల ప్రజలారా ఆలోచించండి ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి చేవెళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని, అన్ని వర్గాల ప్రజలకు ఒక గొంతుకనై అసెంబ్లీలో చేవెళ్ల నియోజకవర్గ సమస్యలపై పోరాడుతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నన్ను నమ్మి రేవంత్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా,బట్టి విక్రమార్క లతో పాటు దేవతతో సమానమైనటువంటి మీరా కుమారి దయవల్ల నాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ వచ్చిందన్నారు . ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు . తనను మీ సొంత వాడిగా అంగీకరించి చేవెళ్ల నియోజకవర్గం లోని హెడ్ క్వార్టర్ మండలానికి చెందిన గ్రామ సర్పంచ్ శైలజ రెడ్డి , ఎంపీటీసీలు అందరూ కలిసి పెద్ద ఎత్తున తనకు మద్దతు తెలిపి నాకోసం ప్రచారం చేయడం తన అదృష్టం అన్నారు.ఏ జన్మలో చేసిన పుణ్యమో తానుమీ అందరికీ రుణపడి ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం లోని టీపీసీసీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అన్ని విధాల ఫెయిల్



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన భీం భరత్ కు మద్దతుగా సొంత గ్రామంలో ప్రజల ఎన్నికల ప్రచారం





**షాబాద్: నవంబర్ 28 (మరో ఉదయం)**

మండలం లోనరేడ్ల గూడా గ్రామస్తులు తన సొంత గ్రామంలో గడపగడప ప్రచారంలో పాల్గొన్నారు. సర్పంచ్ వెంకటేష్, ముక్కు రవి, గడ్డమీది యాదయ్య, బర్క సాయన్న, శ్రీనివాస్, నర్సింలు, గడ్డమీద అంజయ్య,భీమయ్య,హైత బాద్ ,రవి, బర్క యాదయ్య, బర్క బాలరాజ్ బర్క లింగం, ముక్కు నవీన, అర్జున్ గ్రామస్తులు, ఆడపడుచులు పాల్గొన్నారు.అనంతరం సర్దార్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ మాట్లాడుతూ,, చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ కుటుంబ పాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని విడిపించలని అందుకు కాంగ్రెస్ పార్టీ నీ అదికారంలోకి తేవలని పిలుపునిచ్చారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న ఈ ప్రభుత్వం అన్ని విధాల ఫెయిల్ అయ్యిందని,మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ఇంకా అప్పుల రాష్ట్రంగా మారుస్తారని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు భీమ్ భారత్ కు మద్దతు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ మండల మహిళ అధ్యక్షురాలు అశ్విని, భార్గవ రాం,ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, దండు రాహుల్,సీనియర్ నాయకుడు తమ్మిలీ రవీందర్, సర్పంచ్ లు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# సిర్పూర్ నియోజకవర్గంలో డాక్టర్ .ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయం..

## మొయినాబాద్ మండల బీఎస్పీ నాయకులు..

**సిర్పూర్:నవంబర్ 28 (మరో ఉదయం)**

సిర్పూర్ నియోజకవర్గంలో డాక్టర్ .ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయం..మొయినాబాద్ మండల బీఎస్పీ నాయకులు.. సోమవారం ఉదయం సిరిపూర్ కు ప్రచారానికి వెళ్లిన మండల నాయకులు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటు వంటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా బీఎస్పీకి విజయం సాధిస్తుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. మొయినాబాద్ మండలానికి చెందిన పలువురు బీ ఎస్పీ కి చెందిన నాయకులు సిర్పూర్ లో ప్రచారానికి వెళ్ళారు.ఈ సంద్భంగా ప్రవీణ్ కుమార్ ను సన్మానించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ గెలిచి అసెంబ్లీ లో అడుగు పెట్టడం ఖాయమన్నారు. బీఎస్పీ మండల నాయకులు, ప్రస్తుత సీనియర్ స్వేరో పుల్లగల సురేష్ కుమార్ మొయినాబాద్. మండల ఉపాధ్యక్షుడు విక్రమ్ రాయి,మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షులు చేవెళ్ల ప్రభచరణ్. ఎగ్జిక్యూటివ్ నెంబర్ నరసింహ యాదవ్. ఈసీ నెంబర్ అజీనగర్ ప్రసాద్. బాకారం శ్రీకాంత్ గౌడ్. ఎంకేపల్లి ప్రసాద్ కలిసి సిరిపూర్ లోని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ప్రచారానికి బయలు దేరారు. ప్రచారంలో పాల్గొని వారు మరో దయ్యం పత్రికతో మాట్లాడుతూ



సిరిపూర్ గడ్డమీద ఆర్ఎస్పీ గెలుపు ఖాయమని ఏ గుండెను తట్టినా ఏ తలుపును ముట్టినా ఏ మనిషి చేయి తట్టి మాట్లాడిన ఎటు చూసినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నినాదమే అన్నారు.బిఎస్పీ పార్టీ యొక్క నినాదంతోనే నడుస్తుందని ఈసారి అసెంబ్లీకి పెద్ద ఎత్తున బిఎస్పి పార్టీ ఎమ్మెల్యేలు అడుగుపెడతారని ధీమా వ్యక్తం చేశారు.



## పోలింగ్ సందర్భంగా ఈ నెల 30న వేతనంతో కూడిన సెలవు

**రంగారెడ్డి, నవంబర్ 28 (మరో ఉదయం)**



రాష్ట్ర శాసన సభకు ఈ నెల 30 న పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలికెరీ ఒక ప్రకటనలో తెలిపారు ఈ నెల 30 న గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా ఎన్నికల నిర్వహణలో భాగంగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 29న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ స్థానికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం

**రంగారెడ్డి, ననవంబర్ 28 (మరో ఉదయం)**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ నియమావళిని అనుసరిస్తూ జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నవంబర్ 28 మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలికెరి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృష్ట్యా జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి , పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హొటళ్లు, లాడ్జింగ్లు తనిఖీ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రై డేగా ప్రకటించడం జరిగిందన్నారు.

# గులాబీమయమైన పరకాల..

వరంగల్ నవంబర్ 28
(మరో ఉదయం)



ధర్మన్నకి జై కొట్టిన పరకాల ప్రజలు..
-గుండాలకు పరకాలలో చోటు లేదు..
-పరకాల నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నాం..
-గ్యారెంటీ అంటే పేదోడి బతుకులు మార్చాలి,బాండ్ పేపర్ కాదు..
-పరకాలలో భారీ ర్యాలీ నిర్వహించిన చల్లా ధర్మారెడ్డి..

బి.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో వేలాది సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని పరకాల బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పరకాల నియోజకవర్గానికి ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం.పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ను సిఎం కేసీఆర్ సహకారంతో సాధించుకున్నాం.దేశంలో అతిపెద్ద వస్త్ర పరిశ్రమను మన పరకాల నియోజక వర్గంలో ఏర్పాటుచేసుకుని సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించు కోనున్నట్లు తెలిపారు.దేశంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మన తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు.వారి పాలన చేస్తున్న రాష్ట్రాలలో రూ.600 కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వలేదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చెప్తున్న దొంగ గ్యారెంటీలను ప్రజలు నమ్మరని అన్నారు. బాండ్ పేపర్,దొంగ ప్రమాణాలు చేసిన నమ్మే రోజులు పోయాయని అన్నారు.సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 పెన్షన్ ఇస్తూనే ముందు రోజుల్లో 5000 అందిస్తామని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో రైతు బంధు లేదు మన రాష్ట్రంలో తప్ప.రైతులకు బరోసా కల్పిస్తూ వారికి అండగా నిలిచి పంట పెట్టుబడి సహాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్.ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల బీమా,తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తాం.

దళిత బంధు విషయంలో ప్రతిపక్ష పార్టీల మాటలువిని ఆందోళన పడొద్దని,విడతల వారికి అందరికీ దళిత బంధు వర్తింప చేస్తామని తెలిపారు.డిసెంబర్ 15 వ తేదీన ప్రారంభించనున్న కైటెక్స్ కంపెనీ లో 11,000 ఉద్యోగాలు ఇస్తున్నామని ఇందులో మహిళలకు,యువతకు ప్రధాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నారు.తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడిన కాంగ్రెస్ , బీజేపీ పార్టీల నాయకులు గ్రామాల్లో ఓట్లకోసం వస్తె తెలంగాణకు ఏమిచేసారో చెప్పాలని నిలదీయాలని అన్నారు. నర్సంపేట, హనుమ కొండలో మనిషి పరకాలలో ఎలా చెలుతాడని అన్నారు. పరకాల నియోజకవర్గం అంటే నాకు ఇష్టంలేదని బలవంతంగా వచ్చానని చెప్పిన రేవూరి మాటలు ప్రజలు విన్నారని అన్నారు. గడిచిన పది ఎండ్లు బలగం పెంచుకున్న మీ కష్ట నష్టాల్లో మీకు తోడుగా ఉన్నాను. మీసాలు తిప్పినోడు , తొడలు కొట్టినోడు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు...?మోదీ అధికారంలోకి రాగానే నల్లధనం వెనిక్కి తీసుకువస్తామని,ఆ నల్లధనం ప్రతి ఒక్కరికి రూ.15 లక్షలు ఇస్తామని ఆ పైసలు ఎక్కడికి వెళ్ళారు అని ప్రశ్నించారు.. ఎన్నికలు రాగానే దొంగ వాగ్దానాలు చెప్పడం ఆ రెండు పార్టీలకు అలవాటేనని అన్నారు. నేడు రాష్ట్రంలో కేసీఆర్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసాం...మీ కొడుకుగా మీ కుటుంబ సభ్యుడిగా గడిచిన 10 ఏండ్లలో ఉన్నాను.. రేవూరి గుండాలను వెనక పెట్టుకొని తిరుగుతున్నాడు... ఆనాడు నీళ్లు లేక ఇబ్బంది పడ్డ రోజులు మరవకూడదని, నేడు మీ గడప దగ్గరకు గోదావరి నీళ్లు వచ్చాయి..బీజేపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి..ప్రతి పేదవాడికి ఆరోగ్య పరమైన సమస్యలు కోసం రూ.15 లక్షల రూపాయల వరకు ప్రభుత్వమే భరిస్తుంది. మరోసారి ఆశీర్వదించండి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



